# అల్లూరి సీతారామరాజు



రేయ్.. రేయ్.. రేయ్.. రేయ్.. రూథర్ ఫర్డ్
అలా పగలబడి నవ్వకురా..
నాకు నేనుగా వచ్చి లొంగితే తప్ప నువ్వు నన్ను బంధించలేవురా!!
అప్పుడు.. వ్యాపారం అంటూ మాదేశానికి వచ్చి..
నక్క వినయాలు చూపి, మమ్మల్ని మోసగించి..
ఇప్పుడు.. మాపైనే అజమాయిషీ చేస్తావురా..
తెల్లకుక్కా.. గుంటనక్క..

తెలియదురా నీకు నా భరతమాత గురించి..
అలనాడు అశోకుడంతటి చక్రవర్తికి జన్మనిచ్చిన ధర్మభూమిరా ఇది!

అస్త్ర-శస్త్రాలతో లక్షల సైన్యంతో భారతదేశానికి వచ్చిన
ప్రపంచ విజేత అయిన అలెగ్జాండర్ ను
ఒంటి చేత్తో ఎదిరించిన పురుషోత్తముడు పుట్టిన వీర భూమిరా ఇది!

క్షత్రియ వంశంలో పుట్టి రాజ్యాన్ని పదవిని భోగభాగ్యాలను
పచ్చగడ్డి ప్రాయంగా వదిలిపెట్టి ప్రంపంచానికి
మోక్ష మార్గాన్ని చూపిన బుద్ధుడు పుట్టిన శాంతి భూమిరా ఇది!

ధాన్యాన్ని ముత్యాలను, రత్నాలను
రాశులుగా పోసి వర్తకం చేసిన భాగ్యభూమిరా ఇది!

ఆర్యులు, మౌర్యులు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, చోళులు, చాళుక్యులు, కుషాణులు
కాకతీయులు, పల్లవులు, పాండ్యులు, విజయనగర రాజులు, యాదవులు, రాజపుత్రులు, రాష్ట్ర కూటులు, ఢిల్లీ
సుల్తానులు, మొఘలులు పాలనలో స్వర్ణయుగంగా ఉండిన స్వర్గభూమిరా ఇది!

ఒక్కరేమిటి? ఝాన్సీ లక్ష్మీభాయ్, రుద్రమదేవి, ఛత్రపతి శివాజి, కందుకూరి వీరేశలింగం, తిలక్, లాలా లజపతి రాయ్,
ఆజాద్, బిపిన్ చంద్రపాల్, సుభాస్ చంద్రబోస్, దుగ్గిరాల గోపాల కృష్ణయ్య, సరోజిని నాయుడు, దుర్గాబాయ్ దేశ్
ముఖ్ వంటి మహా నాయకులు పుట్టిన వేద భూమిరా ఇది!

మీకు బట్టకట్టడం కూడా తెలియని రోజుల్లోనే
మాదేశంలో నాగరికతలు అభివృద్ధి చెందాయిరా..

మీకు రోజులు ఆసన్నమైనాయిరా
గాంధీ, నెహ్రూ, పటేల్ మిమ్మల్ని ఇక్కడ ఉండనివ్వరురా..
నిద్రపోతున్న భారతజాతిని మేల్కొలిపి స్వాతంత్ర్య సమరాంగమున నిలుపుతున్నారురా.!

# అల్లూరి సీతారామరాజు



కప్పం కట్టాలిరా నీకు కప్పం?
ఎందుకు కట్టాలిరా?
ఈ నేల మాది - ఆ నింగి మాది
ఈ ఆకు మాది - ఆ అడవి మాది
ఈ చెట్టు మాది - ఆ పుట్ట మాది
ఈ కాయ మాది - ఆ పండు మాది
ఈ చినుకు మాది - ఆ నీరు మాది
ఈ భరత భూమే మాదిరా..
ఎందుకు కట్టాలిరా కప్పం?
ఎక్కడి నుంచి వచ్చారురా - మాపై పెత్తనం చేయడానికి?
అప్పుడే మరిచారారా బొబ్బిలిలో విజయరామరాజు దగ్గర తిన్న దెబ్బని?
మాచే మట్టి కరిచిన కవర్డ్, హైటర్ లు గుర్తులేరారా మీకు?..
అప్పుడే ఝాన్సీలో లక్ష్మీబాయి చేసిన కత్తి గాటు మానిపోయిందారా?

ఆ .. ఆ..
నేను చనిపోతున్నానని ఆనంద పడకురా..
నా శరీరంలో నుంచి రాలే ఒక్కొక్క రక్తపు బొట్టు నుంచి ఒక్కొక్క అల్లూరి సీతారామరజు పుడతారురా.

ఆ.. ఆ..
మన్నెంలో మొదలైన ఈ పోరాటం మిమ్మల్ని ఇంగ్లాండుకు తరిమేవరకు ఆగదురా.. ఒక్క సీతారామరాజు పోతే వెయ్యిమంది అల్లూరి సీతారామరజులు పుడతారురా...

ఆ.. ఆ..
అక్కడ కాదురా ఇక్కడ కాల్చు, ఇక్కడ, ఇదిగో ఇక్కడ. తుపాకీ గుండుకు గుండె చూపే జాతి మాది. కాని వెన్ను చూపే జాతి మాది కాదు మీది. గుండే ఇక్కడ ఉంది. కాల్చు రా తుచ్ఛుడా...

ఆ.. ఆ..
వందేమాతరం.. వందేమాతరం.. వందేమాతరం..



**రచన : కూనాటి సురేష్,**
**జి.ప.ఉ. పాఠశాల, ఊరందూరు,**
**శ్రీకాళహస్తి మండలం, చిత్తూరు జిల్లా,**
**Ph : 9441775926**